# రైతులకు బస్తా యూరియా ఇప్పించలేని ఎంపీలు రాజీనామా చెయ్యాలి

**- రైతులకు మళ్ళీ చెప్పులు, పాస్ బుక్ లు లైన్ లో పెట్టే దౌర్భాగ్యం దాపురించింది**
**- కేసీఆర్ ముందుచూపుతో పదేళ్లలో యూరియా కొరత రాలేదు**
**- అరవింద్ కు పలుకుబడి ఉంటే మోదీ దగ్గరికి వెళ్ళి యూరియా తీసుకురావాలి**
**- బడే భాయ్ కి కోపం వస్తుందనా.. చోటే భాయ్ లోపలికి వెళ్తాడనా**

వేల్పూర్, బతుకమ్మ : రాష్ట్రంలో యూరియా కొరత రోజురోజుకు తీవ్రతరం అవుతుంటే, రైతుల గోస పట్టని ఎం. పీ లు ఉండి లాభం లేదని, యూరియా సమస్యకు భాధ్యత వహిస్తూ ఎం. పీ లు వెంటనే. రాజీనామా చెయ్యాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి రాష్ట్ర ఎం. పి లను డిమాండ్ చేశారు. బుధవారం ఆయన వేల్పూర్ మండల కేంద్రంలోని తన నివాసంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నెలరోజుల్ నుంచి బిఆర్ఎస్ పార్టీ యూరియా విషయమై అన్ని వేదికల మీద ప్రభుత్వాని హెచ్చరిస్తున్న, రేవంత్ రెడ్డిని తిడుతున్న, శాపనార్థాలు పెడుతున్న కూడా ఇప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వానికి నాయకులకు కళ్ళు కనిపిస్తలేదా అని ప్రశ్నించారు. యూరియా కోసం రైతు అన్నం లేకుండా, నిద్రాహారాలు లేక గంటల తరబడి పడిగాపులు పడుతున్న ,చెప్పులు లైన్లో , పాస్ బుక్‌లు లైన్ లో పెట్టే పరిస్థితి దాపురించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగం ఇబ్బంది పాలవుతున్నప్పటికీ చీమ కుట్టినట్లు కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని, నిజామాబాద్, బాల్కొండ నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో యూరియా కోసం రైతులు



కష్టాలు పడుతున్నారన్నారు. తండాల్లో నుంచి వచ్చి యూరియా తీసుకు పోవడానికి ఇబ్బందులు పడు తున్న ప్రభుత్వానికి కనబడడం లేదన్నారు. కానిస్టెన్సీ లోని సొసైటీల వారిగా ఇండెంట్లు పెడితే బాల్కొండ మండలంలో 100 సంచులు వచ్చాయని, ఈ వచ్చిన యూరియా సంచులను 10 గ్రామాలకు ఎన్ని ఇస్తారన్నారు. మెండోరా, వేల్పూరు మండలంలో 1 వెయ్యికి గాను 90 సంచులు వచ్చాయని,ఆ అరకొర వచ్చిన సంచులను రైతులకు ఏలేక్కాన వంచుతారన్నారు. మోర్తాడ్ మండలం దోన్ పాల్ గ్రామంలో పోలీసులను పెట్టి టోకెన్లు పంపినీ చేశారని, చరిత్రలో ఎప్పుడైన ఇలా జరిగింద అని, తోర్తి గ్రామంలో కూడా ఇదే కష్టాలు ఉన్నాయన్నారు.

# మధుయాష్కిగౌడ్‌కు సీఎం రేవంత్ రెడ్డి పరామర్శ

**ఫోన్ చేసి ఆరోగ్య వివరాలు తెలుసుకున్న సీఎం**

హైదరాబాద్, బతుకమ్మ : అస్వస్థతకు గురై గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ కు సీఎం రేవంత్ రెడ్డి ఫోన్ చేసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అస్వస్థతకు గురైన కారణాలను తెలుసుకున్నారు. మంగళవారం సెక్రటేరియట్ లో మధుయాష్కీ అస్వస్థతకు గురైన విషయం



తెలుసుకున్న సీఎం వెంటనే స్పందించి ఏఐజీ ఆస్పత్రిలో చేరేంత వరకు వారి సిబ్బంది, అధికారులకు సూచనలు చేసి మానిటరింగ్ చేశారు. ఏఐజీ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి తోనూ సీఎం మాట్లాడి.. మధుయాష్కీ కు అందిస్తున్న చికిత్స పై ప్రత్యేక పర్యవేక్షణ ఉండేలా చూడాలని సూచించారు. ఈ క్రమంలో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి మధుయాష్కికి అన్ని రకాల పరీక్షలను నిర్వహించి చికిత్సను అందించారు. తన ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించి.. పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి కి మధుయాష్కి కృతజ్ఞతలు తెలిపారు. ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహా దారు వేం నరేందర్ రెడ్డి, రాజకీయ ప్రముఖులు ఫోన్లో పరామర్శించారు.

## జర్నలిస్టుల మెగా హెల్త్ క్యాంప్‌కు అపూర్వ స్పందన

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వ ర్యంలో వెల్ నెస్ హాస్పిటల్ సౌజన్యంతో జర్నలిస్టుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య



ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ప్రెస్ క్లబ్ హాల్‌లో జరి గిన క్యాంప్ లో వెల్ నెస్ హాస్పిటల్ వైద్య బృందం జర్నలిస్టులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. గుండె వైద్య నిపుణులు డాక్టర్ సాయిరాం, యూరాలజీ వైద్యులు డాక్టర్ ప్రశాంత్ రెడ్డి, న్యూరో సర్జన్ డాక్టర్ కిరణ్, జనరల్ మెడిసిన్ వైద్యులు డాక్టర్ స్పందన ఆధ్వర్యంలో వైద్యం అందించారు. బీపీ, షుగర్, ఈసీజీ 2డీ ఈకో పరీక్షలు నిర్వహించారు. హెల్త్ క్యాంప్ కు సుమారు 150 మంది జర్నలిస్టులు, జర్నలిస్టుల కుటుంబాలు హాజరయ్యారు.ౕటుంబ సభ్యు లతో కలిసి వచ్చి వైద్య పరీక్షలు చేయించు కున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు అంతడుపుల రామకృష్ణ, భైర శేఖర్, ఆర్గనైజషన్ సెక్రెటరీ మండే మోహన్, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఎనిమిదేళ్ళ బాలుడి అదృశ్యం

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ పట్టణంలోని 5 వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల భారతి రాణి కాలోని బాలుడు అదృశ్యమైనట్లు ఎస్ఐ గంగాధర్ తెలిపారు. వివరాలలోకి వెళ్తే నిజామాబాద్ నగరం లోని చంద్రశేఖర్ కాలనీ కి చెందిన సుమయ్య బేగమ్ తన ఎనిమిదేళ్ల కొడుకు అయినా



మహమ్మద్ హుస్సేన్ ను నిజామాబాద్ నగరంలోని భారతీరాని కాలనీలో తన అమ్మగారైన సమీనా బేగం ఇంటి వద్ద మంగళవారం వదిలి వెళ్ళింది. బాలుడైన మహమ్మద్ హుస్సేన్ ఇంటి ముందర బుధవారం ఉదయం ఆడుకోవడానికి వెళ్లి సాయంత్రమైనా కూడా ఇంటికి రాకపోవడంతో తల్లి సమీనా బేగం తన కూతురు కు తెలపడంతో చుట్టుపక్కల ప్రాంతాలలో వెతికి దొరకలేదు. దీంతో ఐదవ టౌన్ లో ఫిర్యాదు చేశారు. బాలుడు3.5 ఫీట్స్ ఎత్తు, ఎరుపు కలర్ టీ షర్ట్, బ్లూ కలర్ జీన్ పాయింట్ ధరించి ఉన్నాడు.

## కామారెడ్డి రూరల్ సీఐపై ఎస్సీ కమిషన్ సీరియస్

**ఎస్పీ, అదనపు డీజీపీకి నోటీసులు**

నిజామాబాద్, బతుకమ్మ : కామారెడ్డి రూరల్ సీఐపై దళితుల ఫిర్యాదులు మిన్నంటుతున్నాయి. భూకబ్జాలు, అక్రమ నిర్మాణాలు, చెరువుల ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదులను కామారెడ్డి రూరల్ సీఐ రామన్ నిర్లక్ష్యం చేసి, ప్రభావశీలుల పక్షాన వ్యవహరించాడని బాధితులు ఆరోపించారు. ఈ ఆరోపణలపై బాధితులు ఎస్సీ



కమిషన్ ను ఆశ్రయించారు. బాధితుల పూర్వపరాలను పరిశీలించిన జాతీయ ఎస్సీ కమిషన్ సీరియస్‌గా స్పందించింది. కామారెడ్డి జిల్లా ఎస్పీతో పాటు రాష్ట్ర లా అండ్ ఆర్డర్ అదనపు డీజీపీకి నోటీసులు జారీ చేసి, ఫ్యాక్ట్ ఫైండింగ్ రిపోర్ట్ సమర్పించాలని ఆదేశించింది. బాధిత దళితులు ఈ విషయాన్ని నేరుగా ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్లారు. “దళితులపై అవమానం, హక్కుల ఉల్లంఘన జరిగినా సీఐ పై చర్యలు తీసుకోకపోవడం బాధాకరం. పోలీస్ స్టేషన్ లో మాకు గౌరవం లేకుండా ప్రవర్తించారు” అని వారు ఆరోపించారు. ఫిర్యాదులు ముఖ్యమంత్రి వరకు వెళ్లడంతో, ఇక ఎలాంటి చర్యలు తీసుకుంటారో రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారు” అని స్థానికంగా చర్చ సాగుతోంది. ఈ పరిణామాలతో కామారెడ్డి జిల్లా పోలీస్ యంత్రాంగంలో కలకలం రేగింది. కామారెడ్డి జిల్లాలో పోలీస్ బాస్ చిన్న తప్పులను ఉపేక్షించాలని పేరు కలిగి ఉన్నారు. ఏకంగా జాతీయ ఎస్సీ కమిషన్ కు సీఐ పై ఫిర్యాదుల నేపథ్యంలో పోలీసు ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు వేచి చూడాలి.

## గ్రామ పాలన కార్యాలయం ప్రారంభం

బతుకమ్మ, భిక్నూరు: భిక్కనూరు మండలంలోని భిక్కనూర్, బస్వాపూర్ గ్రామాలలో బుధవారం తాసిల్దార్ సునీత గ్రామ పాలన కార్యాలయాన్ని ప్రారంభించారు. తాసిల్దార్ మాట్లాడుతూ గ్రామ



పాలనా కార్యాలయంలో రెవెన్యూ కార్యాలయ సమస్యల పరిష్కారంలో పాలన అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ బాలయ్య, సర్వేయర్ ప్రవీణ్, ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుంచి సౌదాగర్ అరవింద్ సస్పెండ్

బతుకమ్మ, బిచ్కుంద : జుక్కల్ నియోజ కవర్గంలో ఎస్సీ సెల్ చైర్మన్ అని చెప్పుకు ంటూ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న జుక్కల్ మాజీ ఎమ్మెల్యే సౌదా



గర్ గంగారం సోదరుని తనయుడు సౌదాగర్ అరవింద్ ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సస్పెండ్ చేశారని బిచ్కు ంద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధర్పల్ గంగాధర్ తెలియజేశారు. సౌదాగర్ అరవింద్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ అని చెప్పుకుంటూ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడడమే కాకుండా 2003 ఎన్నికల్లో బిజెపి పార్టీకి మద్దతు తెలియజేయడమే కాకుండా పార్టీలో గ్రూప్ రాజకీయాలకు పురుడు పోస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బోధన్ సబ్ కలెక్టర్ సమీక్షా సమావేశం

బతుకమ్మ బోధన్ : బోధన్: నియోజకవర్గ తహసీల్దార్లతో సబ్ కలెక్టర్ నియంత్రణ పట్టిక మ్యాపింగ్ ఓటర్ల డేటా మ్యాపింగ్ అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ



సందర్భంగా ఆయన తహసీల్దార్లను, తమ మండలాల్లో బీఎల్ఓలకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే ఓటర్ల డేటా మ్యాపింగ్‌కు సంబంధించిన విధానాలపై బీఎల్ఓలకు సమగ్ర మార్గదర్శకత్వం ఇవ్వాలని సూచించారు. అదనంగా, ఆయన పీఎస్ వారీగా 2002 ఓటర్ల స్థిర నివేదికలను సమీక్షించి చర్చించారు.

## విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ను సందర్శించిన షబ్బీర్ అలీ

మెండోరా, బతుకమ్మ: శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ దిగువన ఉన్న విద్యుత్ ఉత్పత్తి కేంద్రం బుధవారం అడ్వైజర్ ఆఫ్ తెలంగాణ గవర్నమెంట్ ఎస్సీ ఎస్టీ ఓబీసీ మైనార్టీ నా



యకులు షబ్బీర్ అలీ సందర్శించారు. విద్యుత్ ఉత్పత్తి ఎంత జరుగు తుంది. ఈ సంవత్సరం విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం ఎంత తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు పవర్ హౌజ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## డిచ్ పల్లి పాఠశాలకు క్రీడా పరికరాలు వితరణ

డిచ్‌పల్లి, బతుకమ్మ : జడ్పీ హెచ్ఎస్ డిచ్ పల్లి పాఠశాలకు రూ.60వేల విలువ గల క్రీడా పరికరాలను (హాకీ వాలీబాల్ కిట్) ప్రముఖ పారిశ్రామికవేత్త దయానంద్ రెడ్డి



వితరణ చేశారు.ఈ రోజు క్రీడా పరికరాలను నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ బి.సీతయ్య, సి.ఐ వినోద్, ఎస్.ఐ శరీఫ్ ఆలయ కమిటీ చైర్మన్ శాంతయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సావిత్రి, గ్రామ పెద్దలు భూస సుదర్శన్, నర్సారెడ్డి, యాదగిరి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత ప్రధాని జన్మదిన వేడుకలు


బతుకమ్మ, భిక్కనూరు: భిక్కనూరు మండల కేంద్రంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ 75 వ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ



ఆసుపత్రిలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో పేషెంట్లకు బ్రెడ్ ప్యాకెట్లు, పాలు,పండ్లుపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్, మండల ప్రధాన కార్యదర్శి అతెల్లి తిరుమలేష్, పొన్నాల రంజిత్, ఉపాధ్యక్షులు నాగర్తి నరేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి గారి రమేష్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, పిట్ల రాజయ్య ,శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి,మండల కోశాధికారి మహేందర్ రెడ్డి,ఏక్ నాథ్ బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీత ప్రొఫెసర్ రాంబాబుకు సన్మానం

నిజామాబాద్ రూరల్, బతుకమ్మ : తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2025 సంవత్సరానికి రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డ్ పొందిన ప్రొ. రాంబాబు గోపిశెట్టి ని వైస్‌–



ఛాన్సెలర్ ప్రొ.టి. యాదగిరిరావు, రిజిస్ట్రార్ ఎం. యాదగిరి సమక్షంలో తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ శాలువ, మెమొంటో, పుష్పగుచ్చమిచ్చి ఘనంగా సన్మానించారు.